క్లుప్తంగా

మంచంపట్టిన దుమ్ముగూడెం

దుమ్ముగూడెం: మండలంలోని దుమ్ముగూడెం గ్రామంలోని ప్రజలు జ్వరాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత వారం రోజులుగా గ్రామంలోని 30మంది వరకు వైరల్ జ్వరాలు సోకడంతో వైద్యశాలల చుట్టూ తిరుగుతున్నారు. గోదావరి వరదల అనంతరం గ్రామంలో జ్వరాలు విజృంభించినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా గ్రామంలోని జాలారి వీధి ప్రజలు తీవ్రస్థాయిలో జ్వరబాధితులుగా మిగాలారు. ఒంటి నొప్పులు, కీళ్లనొప్పులు విపరీతంగా వేధిస్తున్నట్లు బాధితులు చెబుతున్నారు. ఇంత జరుగుతున్నా గ్రామంలో గత నాలుగు రోజులుగా ఎటువంటి పారిశుద్ధ్య పనులూ చేపట్టకపోవడం కొసమెరుపు.

ఏరియా ఉత్తమ కార్మికులు వీరే..

మణుగూరుటౌన్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సింగరేణి మణుగూరు ఉత్తమ కార్మికులను ఎంపిక చేశారు. కార్పొరేట్ స్థాయిలో ఏరియా వర్క్‌షాప్ ఎలక్ట్రీషియన్ షైక్ మైబాషా ఎంపికైనట్లు డీజీఎం(పర్సనల్) సలగల రమేశ్ తెలిపారు. అలాగే, ఏరియా స్థాయిలో అన్న ఆంజనేయులు, బి.వెంకటజానకీప్రసాద్, రావూరి లక్ష్మారావు, మురుకుంట్ల సందీప్, జల్లారపు రమేశ్, బాణాల ప్రసాద్, బానోత్ బాలాజీ, గోలి గంగాధరరావు, శ్రీనివాసరాజు ఎంపికయ్యారని వెల్లడించారు.

ప్రజల పక్షాన నిలవాలి



మాట్లాడుతున్న ముద్దా భిక్షం

ములకలపల్లి: కమ్యూనిస్టు పార్టీ కార్యాలయాలు పీడిత ప్రజల పక్షాన నిలవాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా భిక్షంపిలుపునిచ్చారు. మండలపరిధిలోని మూకమామిడి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని మంగళవారం సీనియర్ నాయకులు తాటి రత్తక్క రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శాస్త్ర బోయిన వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తొలుత పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్‌రావు, జిల్లా నాయకులు అమర్లపూడి రాము, నూపా భాస్కర్, కల్లూరి కిశోర్, పోతుగంటి లక్ష్మణ్, నిమ్మల రాంబాబు, మండల కార్యదర్శి కొర్సా రామకృష్ణ. కుర్సం ముత్యాలరావు, వాసం బుచ్చిరాజు, మాజీ ఎంపీటీసీలు నూపా సరోజిని, మడకం విజయ పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్


గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న బీజేపీ నాయకులు

దమ్మపేట: బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం దమ్మపేటలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని చేపట్టి, స్వతంత్ర సమరయోధుల విగ్రహాల చుట్టూ శుభ్రం చేశారు. అలాగే మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, శ్రీపొట్టి శ్రీరాముల విగ్రహాలను శుభ్రం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొలికిపోగు మునలయ్య, గొట్టుపుల్ల దుర్గ శ్రీనివాస్, ప్రశాంత్, రూప, నాగరాజు, కృష్ణవేణి పాల్గొన్నారు.

మాంసాహార విక్రయాలపై నిషేధం

భద్రాచలంఅర్బన్: రేపు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణంలో మాంసాహార విక్రయాలు, జంతు వధను నిషేధిస్తున్నట్లు భద్రాచలం గ్రామ పంచాయతీ అధికారి శ్రీనివాస రావు తెలిపారు. ఈ మేరకు విక్రయాలు దుకాణాల యజమానులకు నోటీసులు అందజేస్తున్నారు. నిబంధనలు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన నోటీసులో పేర్కొన్నారు.

ఎస్సీ వర్గీకరణను నిలిపివేయాలి

చండ్రుగొండ: ఎస్సీ వర్గీకరణ నిలిపివేయాలని మాలమహానాడు ఆధ్వర్యంలో మండలకేంద్రం చండ్రుగొండలోని రాయిచెట్టు సెంటర్‌లో మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు సంఘం బాధ్యులు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో రాయి రాజా, బడుగు శంకర్, దాసరి బాబు, బేతి నాగబాబు, బడుగు కృష్ణవేణి, తంబళ్ళ మంగయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యేల విస్తృత పర్యటన

- మున్సిపాలిటీలో పాయం, గ్రామాల్లో జారే..
- ప్రజా సమస్యలపై ఆరా
- కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత


దమ్మపేట: రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ


మణుగూరుటౌన్: మున్సిపాలిటీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరుటౌన్: గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా మున్సిపాలిటీ అస్తవ్యస్తంగా మారిందని, గత నాయకులు అధికారంలో ఉన్నప్పుడు సుందరయ్య నగర్ వచ్చి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్న రోజే లేదని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మున్సిపాలిటీలోని ప్రధాన వార్డులైన సుందరయ్యనగర్, మేదర్‌బస్తీ ఏరియాల్లో ఎమ్మెల్యే అధికారులతో కలిసి పాదయాత్రగా పర్యటించారు. ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సుందరయ్యనగర్ ప్రజలు.. వరద కారణంగా కట్టువాగు పొంగి వరదనీరు ఇంట్లోకి వస్తోందని, సమస్య పరిష్కరించాలని కోరారు. అలాగే మేదర్‌బస్తీలోని బ్రిడ్జి విస్తరించాలని, బ్లీచింగ్, చెత్త సేకరణ, తాగునీటి సమస్యలు ప్రజలు ఏకరువు పెట్టగా మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా విద్యుత్ స్తంభాలు, డ్రెయినేజీల నిర్మాణంతో పాటు తమ వార్డులను పట్టించుకోవడం లేదంటూ పలువురు స్థానికులు విన్నవించగా, సంబంధిత అధికారులను అవసరమైన పనులకు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. సమితిసింగారంలోని అగ్ని మాపక కేంద్రంలో కొద్దిపాటి వర్షానికే వరద నీరు నిలుస్తుండటంతో ఎమ్మెల్యే ఆకస్మికంగా సందర్శించి సిబ్బందితో మాట్లాడారు. సరైన వసతులు కల్పించి అగ్నిమాపక కేంద్రం రూపురేఖలు మారుస్తానని హామీనిచ్చారు. అదేవిధంగా మణుగూరులోని ఎస్సీ లేడీస్ హాస్టల్ తనిఖీ చేసి హాస్టల్ సదుపాయాలను పరిశీలించారు. రికార్డుల్లో ఉన్న అవకతవకలు, మెనూ పాటించకపోవడం తదితర అంశాల్లో హాస్టల్ వార్డెన్ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రహరీ గోడ మరమ్మతులకు నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్, పట్టణ అధ్యక్షుడు శివసైదులు, అధికారులు రాఘవరెడ్డి, ఉమామహేశ్వరరావు, సీఐ సతీష్‌కుమార్, ఏఈ సత్యనారాయణ, వేణు, నాయకులు గూడిపూడి కోటేశ్వరరావు, కూచిపూడి బాబు, అబ్దుల్లా, గణేశ్ రెడ్డి, పాతూరి వెంకన్న, పెనుగొండ సాంబశివరావు, దొడ్డపనేని మధు, నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..

అశ్వాపురం: మండలంలో పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అందజేశారు. రూ.8 లక్షల 75 వేలు విలువ గల చెక్కులను ఎమ్మెల్యే పాయం లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి రమేష్, తూము వీరరాఘవులు, ఆవుల రవి, కమటం నరేష్, పర్వత నరేష్, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఇంటింటికీ జారే..

ములకలపల్లి: 'మీ ఎమ్మెల్యే మీ ఇంటికి' పేరిట ఎమ్మెల్యే ఆదినారాయణ మంగళవారం మండల వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించారు. కొత్తగంగారం మొదలుకుని పలు గ్రామ పంచాయతీల్లోని వివిధ గ్రామాలను ఆయన సందర్శించారు. ఇంటింటికీ తిరిగి 64 మంది కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు స్వయంగా చెక్కులను అందజేశారు. తహసీల్దార్ గుడ్ల పుల్లారావు, ఎంపీడీఓ మహాలక్ష్మి, ఎంపీఓ లక్ష్మయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్‌రావు, గాడి తిరుపతిరెడ్డి, కారం సుధీర్, సుధాకర్, చిరుమప్పు, రాజేశ్, రవితేజ, కోరంపల్లి చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

దమ్మపేట: రైతుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మంగళవారం మండలంలోని మొండివర్రె పంచాయతీ సరోజినాపురం గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ రైతులు పలు సమస్యలను ఎమ్మెల్యేకు వివరించగా, వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మద్దిశెట్టి సత్య ప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

సైకిళ్ల అందజేత..

తిమ్మంపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దాతల ద్వారా కొనుగోలు సేకరించిన సైకిళ్లను అందజేశారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతుల మీదుగా చిన్నారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ పుల్లారావు, ఎంపీడీఓ మహాలక్ష్మి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్‌రావు, గాడి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

మెడికో హత్యకు నిరసన


భద్రాచలం పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న ఐఎంఏ సభ్యులు

భద్రాచలంఅర్బన్: కోల్‌కతాలోని ఆర్జీ కార్ మెడికల్ కాలేజీలో పీజీ రెండో సంవత్సరం విద్యార్థినిపై అత్యాచారం, హత్య ఘటనపై భద్రాచలంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం నిరసన తెలిపారు. పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్ నుంచి బ్రిడ్జి పాయింట్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాచలం ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ మోహన్ రావు మాట్లాడుతూ.. నింధితుడిపై కఠిన చర్యలు తీసుకోని, మెడికో వైద్యురాలి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ రామకృష్ణ, కోశాధికారి సురేష్ కుమార్, జాయింట్ సెక్రటరీలు డాక్టర్ స్పందన, రమేష్ చంద్ర, సభ్యులు డాక్టర్ క్రాపా విజయ్, అక్కినేని లోకేష్, శ్రీక్రాంతి, సంతోష్‌కుమార్, నీలిమ, విజయరావు, హేమంత్, సుకన్య రెడ్డి, నరసింహారెడ్డి, జగదీశ్, తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ నూతన కమిటీ ఎన్నిక


అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన రవి, మాల్యాద్రి

చర్ల: ఏఐటీయూసీ చర్ల మండల నూతన కమిటీని మంగళవారం చర్లలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెండు రోజుల పాటు చర్లలో జరిగిన ఏఐటీయూసీ 18వ మండల మహాసభ అనంతరం ఈ ఎంపిక జరిగింది. మండల అధ్యక్ష, కార్యదర్శులుగా లంకపల్లి రవి, గుంజి మాల్యాద్రిలను, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సాయిల తిరుపతి, ఉపాధ్యక్షులుగా ఎండీ కరీం, తుందూరి అనీల్‌కుమార్, కుంజాల వెంకట్రావు, తుర్రం సమ్మక్కలను, సహాయ కార్యదర్శులుగా ఉప్పులూరి రాంబాబు, వాసం నగేశ్వరావు, నంబూరి నాగేశ్వరావు, బోడిక స్వరూప, ఎస్‌కె.ఖాజాలతో పాటు 36 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు, ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షుడు కల్లూరి వెంకటేశ్వరావు, పార్టీ మండల కార్యదర్శి నూపా పోతయ్య, జిల్లా నాయకులు అడ్డగర్ల తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

హర్ ఘర్.. తిరంగా..


చర్లలో ర్యాలీ నిర్వహిస్తున్న జవాన్లు, అధికారులు

చర్ల: స్వాతంత్ర్య దినోత్సవ నేపథ్యంలో దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా మహోత్సవ్‌లో భాగంగా మంగళవారం చర్ల మండలంలో సీఆర్‌పీఎఫ్ 151 బెటాలియన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని కలివేరులోని ప్రధాన కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ తేగడ, గుంపెన్నగూడెం, రాళ్లగూడెం చర్ల మీదుగా సాగింది. ర్యాలీలో సీఆర్‌పీఎఫ్ జవాన్లు, అధికారులు త్రివర్ణ పతాకాలను చేబూనీ భారత్ మాతాకీ జై అంటూ పెద్ద ఎత్తున నినదించారు.

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ..

సీఆర్‌పీఎఫ్ 151 బెటాలియన్ ఆధ్వర్యంలో సివిక్ యాక్షన్ ప్రోగాంలో భాగంగా మంగళవారం మండల సరిహద్దున ఉన్న బీజాపూర్ జిల్లా పామేడులోని బాలుర వసతి గృహంలో విద్యార్థులకు సైకిళ్లు, నిత్యావసర వస్తువులను అందజేశారు. బెటాలియన్ కమాండెంట్ రాజీవ్‌కుమార్ విద్యార్థులకు సైకిళ్లను అందజేసిన అనంతరం మాట్లాడుతూ.. విద్యాబుద్ధులు నేర్చుకుని ఆదివాసీల అభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో సెకెండ్ ఇన్ కమాండెంట్ నితిన్ షిండే, డిప్యూటీ కమాండెంట్ పార్థసారథి, అసిస్టెంట్ కమాండెంట్ అశ్వనికుమార్ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్ల తనిఖీ

అశ్వాపురం: మండల పరిధిలోని బట్టీలగుంపు గ్రామంలో ఎన్నికల ముందు నిర్మించిన సీసీ రోడ్లను పంచాయతీరాజ్ క్వాలిటీ కంట్రోల్ డీఈ శశికళ మంగళవారం తనిఖీ చేశారు. సీసీ రోడ్ల నిర్మాణంపై అసంతృప్తి వ్యక్తం చేసి మరల సీసీ రోడ్లు నిర్మించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ చక్రధరాచారి తదితరులు పాల్గొన్నారు.

ఇటుక బట్టీల్లో..

మండల పరిధిలోని బీజీకొత్తూరు, సీతారాంపురం, గొల్లగూడెం, గొందిగూడెం గ్రామాల్లో ఇటుక బట్టీలను మంగళవారం పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ రవీందర్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ సంగీతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పూరిపాక దగ్ధం

దుమ్ముగూడెం: మండలంలోని బుర్రవేములకు చెందిన అనుముల నరసింహారావుకు చెందిన పూరిపాక అగ్నిప్రమాదంలో దగ్ధమైంది. ఈ ఘటన మంగళవారం జరగగా, ఇంట్లోని వస్తువులన్నీ పూర్తిగా కాలిపోయాయి.

మొక్కలు పంపిణీ

భద్రాచలంఅర్బన్: భద్రాచలం గ్రామ పంచాయతీ పరిధిలో మంగళవారం ఉపాధి హామీ పథకంలో భాగంగా పట్టణంలోని ప్రతీ ప్రభుత్వ పాఠశాలలకు, ఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికీ ఐదు లేదా ఆరు రకాల మొక్కలను పంపిణీ చేస్తున్నారు. కార్యక్రమంలో పంచాయతీ ఈఓ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పనిభారం సరికాదు

చర్ల: అంగన్‌వాడీ టీచర్లపై ప్రభుత్వం అదనపు పనిభారం మోపడం సరైంది కాదని ఐఎఫ్‌టీయూ డివిజన్ నాయకుడు కొండా చరణ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం చర్లలో మహిళా శిశు సంక్షేమశాఖ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అంగన్‌వాడీ టీచర్, ఆయా పోస్టులు ఖాళీగా ఉండడంతో ఉన్న వారిపై అదనపు భారం పడుతోందని, దీనివల్ల చిన్నారులు, గర్భిణులకు పోషకాహార కల్పన కూడా సరైన రీతిలో సాధ్యం కావడం లేదని అన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ మండల నాయకులు పురిటి స్వాంత్, కిషోర్, కౌశిక్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ రేణుకా చౌదరి జన్మదిన వేడుకలు

అశ్వారావుపేటరూరల్: రాజ్యసభ సభ్యురాలు, మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు మొగళ్లపు చెన్నకేశవరావు, జ్యేష్ఠ సత్యనారాయణ చౌదరి ఆధ్వర్యంలో అశ్వారావుపేటలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో పేదలు, రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్‌కే పాషా, ఎస్ బాలయ్య, సీహెచ్ సత్యనారాయణ, కే శ్రీను, సురేష్, అనిల్, కృష్ణ, ముళ్లగిరి మోహన్, గుజ్జ వెంకటేశ్వరరావు, మణిరాజు, ఏసు పాల్గొన్నారు.

క్రీడాకారుడికి అండగా ఉంటా..


ఎమ్మెల్యే వెంకట్రావుకు దరఖాస్తు అందజేస్తున్న క్రీడాకారుడు సూర్య

భద్రాచలంటౌన్: భద్రాచలం ఏజెన్సీ నుంచి అంతర్జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన ఆదివాసీ గిరిజన క్రీడాకారుడు సూర్యకు అండగా ఉంటానని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నేపాల్ దేశంలో జరిగే తైక్వాండో క్రీడలకు ఎంపికైన సూర్యను ఎమ్మెల్యే వెంకట్రావ్ అభినందించారు. సూర్య క్రీడల్లో పాల్గొనేందుకు అవసరమైన ఆర్థిక సహాయం కోసం ఎమ్మెలకు దరఖాస్తు చేసుకోగా.. పూర్తి స్థాయి సహకారం అందిస్తానని వెంకట్రావ్ హామీ ఇచ్చారు.

దివ్యాంగురాలికి ఆర్థిక సాయం

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణం సుభాష్ నగర్ కాలనీకి చెందిన బానోత్ సుభద్ర అనే దివ్యాంగురాలికి వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్థిక చేయూతను అందించారు. భర్త చనిపోవడం, కూతురు దివ్యాంగురాలుగా ఉండడంతోపాటు అనారోగ్యంతో బాధపడుతున్న సుభద్రకు ఫౌండేషన్ చైర్మన్ మంథెన వెంకటరామరాజు రూ.10వేలు వితరణగా అందించారు. కార్యక్రమంలో చేతనా మీ సేవా నిర్వహకుడు రంజిత్‌నాయక్, వసుధ ఫౌండేషన్ డివిజన్ బాధ్యులు వేఘ్నేశ్న శ్రీనివాస రాజు, సభ్యులు పీవీ సత్యనారాయణ, క్లాసిక్ షరీఫ్, రంజిత్ నాయక్, సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

అర్చకుడికి..

దుమ్ముగూడెం: మండలంలోని ఆంధ్రకేసరి నగర్ కాలనీ గ్రామానికి చెందిన అర్చకుడు జిలకర్ర వీరయ్య ఆర్థిక ఇబ్బందులు ఎదర్కొంటుండగా.. జిల్లా ధూప దీప నైవేద్య అర్చక ఆత్మీయ సమ్మేళన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. ఉపాధ్యక్షుడు అరుట్ల రాజగోపాల్‌చార్యులు, ఈసీ మెంబర్లు రాఘవశర్మ, నోముల భీష్మాచారిలు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలందించాలి


సిబ్బందికి రెయిన్‌కోట్లు, గ్లౌజులు అందిస్తున్న కమిషనర్ ఉమామహేశ్వరరావు

మణుగూరుటౌన్: మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో చెత్త సేకరణతో పాటు పరిసరాల పరిశుభ్రతను ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలందించాలని మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళవారం సిబ్బందికి రైన్‌కోట్లతో పాటు చెత్త సేకరణలో వినియోగించే రక్షణ కవచాలు కార్యాలయ ఆవరణలో అందించారు. అదేవిధంగా వానకాలం నేపథ్యంలో సిబ్బంది సైతం వారి ఆరోగ్యంపై దృష్టి సారించి ప్రజలకు మెరుగైన సేవలందించి మున్సిపాలిటీని స్వచ్ఛతలో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అదేవిధంగా ఇంకా రావాల్సిన కొబ్బరి నూనె తదితర సామగ్రిని వేగంగా అందించే విధంగా కృషి చేస్తానన్నారు. మున్సిపాలిటీ సిబ్బంది ఉన్నారు.

దేశ నిర్మాణంలో ఉపాధ్యాయులే కీలకం


మాట్లాడుతున్న తహసీల్దార్ ముజాహిద్

బూర్గంపాడు: దేశ నిర్మాణంలో ఉపాధ్యాయులే అత్యంత కీలకమని తహసీల్దార్ ముజాహిద్ అన్నారు. సోంపల్లి ప్రాథమికోన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు మంగళవారం వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన తహసీల్దార్ మాట్లాడారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు మోహన్, సైదులు, రవి, తిరుపతమ్మలను ఘనంగా సన్మానించారు. ఐటీసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పాకాల దుర్గాప్రసాద్, కాంప్లెక్స్ హెచ్‌ఎమ్ ఉషారాణి, హెచ్‌ఎమ్ గోవిందు, కె.వెంకటేశ్వర్లు, శంకర్, శిరోమణి, ఉమ, గాదె నర్సిరెడ్డి, బాగి వెంకట్రావు, నస్కూరి లక్ష్మీనారాయణ, పండగ రాములు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై మాక్ డ్రిల్


ఆస్పత్రిలో మాక్‌డ్రిల్‌తో అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక అధికారి శ్రీనివాస్

భద్రాచలంఅర్బన్: అగ్నిమాపక శాఖ అధికారులు మంగళవారం భద్రాచలంలోని కూనవరం రోడ్డులో ఉన్న ప్రైవేట్ ఆస్పత్రిలో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఆస్పత్రిలో పనిచేసే సెక్యూరిటీ సిబ్బంది, వార్డు బాయ్‌లు, అటెండర్స్, సిబ్బందికి అనుకోకుండా అగ్ని ప్రమాదం సంభవిస్తే మంటలను ఎలా ఆర్పాలి? అగ్నిమాపక సామగ్రిని ఎలా వినియోగించాలి? అన్న అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భద్రాచలం అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, ఫైర్‌మెన్ వెంకటరామిరెడ్డి, కరిణ్, కన్నయ్య, ఫైర్ డ్రైవర్ ముబీన్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ముమ్మరంగా వైద్య శిబిరాలు

గుండాల: పెద్దదోగు గ్రామంలో మంగళవారం ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ మనీష్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రత తోటే వ్యాధులు దూరం అవుతాయని అన్నారు. ఏఎస్ఎం భువనేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ రాఘవులు ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

భద్రాచలంఅర్బన్: పట్టణంలోని మానవసేవా వాలంటరీ ఆర్గనైజేషన్ (సరోజిని దేవీ వృద్ధాశ్రమంలో) మంగళవారం భద్రాచలం ప్రభుత్వ ఆయుర్వేద ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. 105 మంది వృద్ధులకు పలు రకాలు పరీక్షలు జరిపి, మందులు అందించినట్లు ఆయుర్వేద వైద్యురాలు గుమ్మడి అరుణ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఆయుర్వేద ఇన్‌చార్జ్ వైద్యుడు వెంకటేశ్వరరావు, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ హరీష్ గౌడ్, ఫార్మసిస్ట్ వీరయ్య, ఎంఎస్ఓ విజయ్‌కుమార్, ఆశ్రమ నిర్వహకులు రఫీ పాల్గొన్నారు.

ప్రతిపాదనలు ఉపసంహరించుకోవాలి

మధ్యాహ్న భోజన పథకాన్ని హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్‌కి అప్పజెప్పే ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10 వేలు వేతనం ఇవ్వాలని సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం నిరసనలు చేపట్టారు. విద్యావనరులు, తహసీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేపట్టి, అధికారులకు వినతిపత్రాలు అందించారు.

– సాక్షి నెట్‌వర్క్


దుమ్ముగూడెం: ఎంఈఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న కార్మికులు


కరకగూడెం: తహసీల్దార్ నాగ ప్రసాద్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం


దమ్మపేట: వినతి పత్రాన్ని అందిస్తున్న కార్మికులు


చర్ల: విద్యావనరుల కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు